# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా


ప్రజా ఆశీర్వాద యాత్రలో ప్రజలతో మట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

- *దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు*
- *సబ్బండ వర్గాల అభ్యున్నతే సీఎం కేసీఆర్ ధ్యేయం*
- *కాళేశ్వరం ఆలయాన్ని మరో తిరుపతిగా మారుస్తా..*
- *40 ఏళ్లలో జరగని అభివృద్ధి నాలుగేళ్లలో చేసి చూపించాను..*
- *ఆలోచించి అభివృద్ధికి పట్టం కట్టండి*
- *బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్*
- *మంథని మహదేవపూర్, కాటారం మండలాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర*

కాళేశ్వరం/కాటారం, అక్టోబర్1: '40 ఏళ్లు నియోజకవర్గ ప్రజలను బానిసలుగా చేసుకొని, మీ ఓట్లతో ఆస్తులు కూడబెట్టుకున్నారే తప్ప అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి అభివృద్ధికి పట్టం కట్టండి. మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి, మీ భవిష్యత్‌కు బంగారు బాట వేస్తా' అని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం మహదేవపూర్ మండలం కాళేశ్వరం, కన్నేపల్లి, పుస్కుపల్లి, మద్దులపల్లి, అన్నారం, కాటారం మండలంలోని గుండ్రాత్‌పల్లి, దామరకుంట, విలాసగర్, గంగారం గ్రామాల్లో ఆయన ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. కాళేశ్వరం ఆలయంలోని జొవ్వడి కొక్కరావు విగ్రహానికి పూలమాల వేశారు. ప్రజలు అడుగడుగునా యాత్రకు నీరాజనం పలికారు. మహిళలు మంగళహారతులతో బ్రహ్మరథం పట్టారు. గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. తనకు ఒక్క అవకాశమిస్తే నియోజకవర్గానికి కరెంటు, ఊరూరా బడులు, వైద్యం, రోడ్లు అందుబాటులోకి తీసుకవచ్చానన్నారు. 2018 లో సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో జడ్పీ చైర్మన్‌గా ప్రతి సంక్షేమ పథకాన్ని గడపగడపకూ చేర్చానని తెలిపారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే కాళేశ్వరం ఆలయాన్ని మరో తిరుపతి చేస్తానని పేర్కొన్నారు. అభివృద్ధిని నిరంతరం కొనసాగించాలంటే వచ్చే ఎన్నికల్లో మీ బిడ్డగా తనను ఆశీర్వదించాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేయడంతో ఆదర్శంగా మారాయన్నారు. రైతుబీమా, రైతు బంధు, దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రతి ఇంటికి చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, ఏఎంసీ చైర్మన్ మమత, కాళేశ్వరం ఎంపీటీసీ మమత, సర్పంచ్ వసంత, వైస్ ఎంపీపీ స్వప్న, గ్రామశాఖ అధ్యక్షుడు రమేశ్, బర్ల కుమార్, మంచినీల్ల శ్రీనివాస్, నాయకులు మోహన్‌రెడ్డి, నాగరాజు, పవన్, రాంనారాయణ, మధుసూదన్, ఓగేశ్, శ్రీకాంత్, కాటారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, పార్టీ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు భూపెల్లి రాజు, యూత్ మండల అధ్యక్షుడు రామిల్ల కిరణ్, ఎంపీటీసీలు బాసాని రవి, బండం రాజమణి, సర్పంచ్ రాహుల్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పంతకాని సడవలి, రైతుబంధు సమితి అధ్యక్షుడు కుడుదుల రాజబాబు, నాయకులు వెంకటేశ్వరరావు, రాజేంద్రచారి, నరివెద్ది శ్రీనివాస్, కిరణ్‌గౌడ్, విఠల్, శంకరయ్య, సమ్మయ్య, సడవలి, సుజాత, శ్రీలక్ష్మి, సౌజన్య ఉన్నారు.

***బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు***

ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా కన్నేపల్లిలో బీజేపీ నాయకుడు పోటు శ్రావన్‌రెడ్డితో పాటు 20 మందిని మధుకర్ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. చంద్రుపల్లిలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఎస్సీసెల్ సోషల్ ప్రధాన కార్యదర్శి కొండగోర్ల సంతోష్‌తో పాటు 30 మంది కార్యకర్తలను, కాళేశ్వరంలో వివిధ పార్టీలకు చెందిన సూమరు 30 మందిని మధుకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

***విద్యార్థులతో మాటా ముచ్చట..***

పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కాళేశ్వరంలో గిరిజన అశ్రమ పాఠశాలలను సందర్శించారు. చిన్నారులు ఆయనను చూసి దగ్గరకు వచ్చి 'అన్న నమస్తే' అంటూ పలకరించారు. వెంటనే మధుకర్ వారితో మాట్లాడారు. మా పాఠశాలలో మన ప్రభుత్వం వల్లనే సన్నబియ్యంతో అన్నం తింటున్నామని, మంచిగా చదువుకుంటున్నామని తెలిపారు. వారికి తన ఫోన్ నంబర్ ఇచ్చి ఎప్పుడు ఏ అపద వచ్చినా ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం చిన్నారులతో సెల్ఫీ దిగారు.

# హ్యాట్రిక్ విజయం ఖాయం

- **వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వంద సీట్లతో సీఎంగా మళ్లీ కేసీఆర్..**
- **తెలంగాణ ప్రభుత్వంలో పారదర్శకంగా పథకాల అమలు**
- **బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**
- **వెంకటాపూర్ మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం**

వెంకటాపూర్, అక్టోబర్ 1: రానున్న ఎన్నికల్లో వంద పైచిలుకు అసెంబ్లీ స్థానాలతో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా చరిత్రలో నిలిచిపోవడం ఖాయమని జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి జోస్యం చెప్పారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ నియోజకవర్గంలో ఘనవిజయం సాధిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నేటికీ రూ.600 పెన్షన్లు అమలులో ఉన్నాయని, ఆయా పార్టీల నాయకులు ఎన్నికల వేళ చేసే తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని సూచించారు. ఎన్నికల్లో తన గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, ఎంపీపీ బుర్ర రజితా సమ్మయ్య, జడ్పీటీసీ జీ రుద్రమదేవీ అశోక్, జిల్లా నాయకుడు మల్క రమేశ్, మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహీర్‌పాషా, డీసీసీబీ డైరెక్టర్లు మాడుగుల రమేశ్, గోపాల్‌రావు, రామప్ప పరిరక్షణ సమితి చైర్మన్ అకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు, సర్పంచ్ మెడబోయిన అశోక్, ఎంపీటీసీ పోశాల వీరమల్లు, సీనియర్ నాయకులు కృష్ణప్రసాద్, కూరెళ్లి రామచారి, హర్జీనాయక్, తండా రమేశ్ పాల్గొన్నారు.


బొగత జలపాతం అందాలను వీక్షించి సెల్ఫీలు దిగుతున్న పర్యాటకులు, స్విమ్మింగ్ పూల్‌లో సందడి చేస్తూ..

# బొగత వద్ద పర్యాటకుల సందడి

వాజేడు, అక్టోబర్ 1: మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న తెలంగాణ నయగార బొగత జలపాతం అందాలను చూసేందుకు ఆదివారం రాష్ట్ర నలుమూలల నుంచి పర్యాటకులు తరలివచ్చారు. జలపాతంలో స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి సందడి చేశారు. సెల్ఫీలు, ఫొటోలు దిగుతూ ఎంజాయ్ చేశారు. జలపాతం వద్ద స్విమ్మింగ్‌పూల్‌లో పర్యాటకుల కోలాహలం నెలకొన్నది. 50 అడుగుల పైనుంచి జలువారుతున్న జలపాతం అందాలకు ఫిదా అయ్యారు.


# రామప్పలో సండే సందడి

వెంకటాపూర్, అక్టోబర్ 1: మండలంలోని పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయం ఆదివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిగా వచ్చి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించారు. ఆలయంలో కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఫొటోలు, సెల్ఫీలు దిగారు. అనంతరం రామప్ప సరస్సుకు చేరుకొని బోటింగ్ చేసి ఆహ్లాదంగా గడిపారు. పురావస్తుశాఖ ఆధ్వర్యంలో రామప్పలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు.

సందర్శించిన ఎస్పీ..

ఎస్పీ గౌష్ ఆలం స్నేహితులతో ఆలయాన్ని సందర్శించారు. అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. సన్మానించి, ఆశీర్వచనం అందజేశారు. రామప్ప సరస్సు వద్దకు వెళ్లి బోటింగ్ చేశారు. వారి వెంట ఎస్సై తాజొద్దీన్ ఉన్నారు.


రామప్ప ఆలయంలో స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు


గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

# అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..

- ***వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో 200 మంది చేరిక***
- ***కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు***

ఏటూరునాగారం, సెప్టెంబర్ 1: స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునిల్‌కుమార్, మాజీ ఎంపీపీ కోనేరు నగేశ్, అన్నబోయిన రాజు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 200 మంది ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకుమలమర్రి లక్ష్మీనర్సింహారావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్తగా పార్టీలో చేరిన పలువురు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ క్రమంలో పార్టీలో చేరిన వారిని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహరావు అభినందించారు. అనంతరం పార్టీ శ్రేణులు జిల్లా అధ్యక్షుడిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సునీల్ కుమార్, మండల మాజీ అధ్యక్షుడు కూనూరు మహేశ్ గౌడ్, మాజీ ఎంపీపీ నగేష్, రామన్నగూడెం ఎంపీటీసీ అల్లి సుమలతా శ్రీనివాస్, చల్పాక ఎంపీటీసీ కోట నర్సింహులు, మాజీ ఎంపీటీసీ బెడిక రమేశ్, సీనియర్ నాయకులు ఎండీ వలీబాబా, పోదెం కృష్ణప్రసాద్, కాకులమర్రి ప్రదీప్‌రావు, గండేపెల్లి నర్సయ్య, ఏటూరునాగారం 2వ ఎంపీటీసీ కుమ్మరి స్వప్న చంద్రబాబు, అల్లి శ్రీనివాస్, తుమ్మ సంజీవరెడ్డి, మాదరి రామయ్య, జాడి భోజరావు, షఫీ, రాజు, గుర్రం కనకయ్య, బాస పుల్లయ్య, కాల రామకృష్ణ, ప్రశాంత్, మొట్లా నాగేంద్ర, సాబీర్, సాయికుమార్, రాహుల్, నవీన్, అఖిల్, తిరుపతి, మహేశ్, వంశీనాయక్, సాయి వర్ధన్, నగేశ్‌యాదవ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
సబ్ ఎడిటర్లు కావలెను
ప్రముఖ దినపత్రిక నమస్తే తెలంగాణ
వరంగల్ యూనిట్
కార్యాలయంలో పని చేయడానికి
సీనియర్ సబ్ ఎడిటర్లు/సబ్ ఎడిటర్లు
కావలెను.
తెలుగు భాష, క్వార్క్ ఎక్స్‌ప్రెస్ మీద పట్టు,
ప్రధాన పత్రికల్లో సబ్ ఎడిటర్‌గా పని చేసిన అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన బయోడేటాను
hr@tppl.news మెయిల్ ఐడీకి
ఈ నెల 5 లోగా పంపగలరు.
వివరాలకు 040-23291159